క్లుప్తంగా

బీజేపీ కార్యవర్గం నియామకం

రామగిరి(నల్లగొండ): బీజేపీ నల్లగొండ మండల నూతన కమిటీని అధ్యక్షుడు అనిల్‌కుమార్ శుక్రవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రేగట్టె రుక్మాగౌడ్, పంజాల యాదగిరి, జంజిరాల మల్లికార్జున్, చింతపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శులుగా ఖాకీ నర్సింహ, సురకంటి వెంకట్‌రెడ్డి, కార్యదర్శులుగా నారగోని భార్గవి, సుంకరబోయిన లింగస్వామి యాదవ్, గురిజాల నరేష్, పగిళ్ల వెంకన్న, కోశాధికారిగా బొప్పని మమతను నియమించారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాలను జారీ చేశారు.

చిట్యాల: బీజేపీ చిట్యాల పట్టణ నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ఉపాధ్యక్షులుగా ముప్ప సుఖేందర్‌రెడ్డి, అమరోజు సునిత, వైరాల రావుల్, వెలిమినేడు భానుప్రకాష్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలగా బెల్లి నరేష్‌యాదవ్, నాలావత్ కృష్ణ, కన్నెబోయిన మురళీయాదవ్, నల్ల మల్లారెడ్డి, బొక్క ధనుంజయ్‌రెడ్డి, ట్రెజరర్‌గా దేవరపల్లి సురేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మాస స్వరూప, చికిలంమెట్ల సుజాత, కొండా శ్రవణ్‌గౌడ్, అమరోజు గోవర్ధన్, ముక్కాముల పరమేష్, ఏళ్ళ సాయిరాంలు నియామకయ్యారు.

చిరుద్యోగికి ఉపాధ్యాయుల ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఎంఈఓ

చండూరు: మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తున్న సైదులు తండ్రి తోటయ్య మరణించడంతో పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయులు శుక్రవారం రూ.76వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, యూనియన్ అధ్యక్షుడు ఎడ్ల భిక్షం, ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లుగౌడ్, నర్సింహారావు, పిల్లి యాదగిరి, డి.మధుమోహన్, సుధారాణి, యాదయ్య, వెంకట్‌రెడ్డి, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కన్వీనర్‌గా బుర్ర శేఖర్



మర్రిగూడ: మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన బుర్ర శేఖర్ సీపీఐ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి సమక్షంలో జరిగిన 15వ మహాసభలో శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



సర్వారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న పాశం రాంరెడ్డి

తిప్పర్తి : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలంలోని సర్వారం, ఇండ్లూరు, మామిడాల, ఎల్లమ్మగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గు పోసుకున్న వారు వేగంగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు నాగులవంచ లింగారావు, బద్దం సుధీర్ పుల్లాభట్ల ప్రవీణ్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, పల్లే ఎల్లయ్య, సందీప్‌రెడ్డి, పేరం వెంకన్న, అంబేద్కర్, దారమల్ల సైదులు, సరిత, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జయరాం

కనగల్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ జయరాం అన్నారు. శుక్రవారం కనగల్ మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఏఈ వెంకటేశ్వర్లు నాయకులు పగిడిపాటి సత్తయ్య, కొండ ఏడుకొండలు, మాచర్ల రాములు, మండలి పరమేష్, గోగు రవి, కొండ జీవన్, గోగు రమేష్, గోగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా అప్రోచ్ రోడ్లు

- సుమారు 6 మీటర్లు ఎత్తులో రోడ్ల నిర్మాణం
- ఇరువైపులా ఏర్పాటు చేయని రెయిలింగ్
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



రెయిలింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉన్న మూసీనది బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు



సుమారు 20 అడుగుల ఎత్తులో ఉన్న అప్రోచ్ రోడ్డు



గురుజాల-తుడిమిడి క్రాస్‌రోడ్డు వద్ద స్థానికులు కర్రలతో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

శాలిగౌరారం: అడ్డగూడూరు మండలంలోని మానాయికుంట, శాలిగౌరారం మండలంలోని గురుజాల గ్రామాల మధ్య మూసీనదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్లు ప్రమాదకరంగా మారాయి. అప్రోచ్ రోడ్లు సుమారు 6 మీటర్లు (20 అడుగులు) ఎత్తు నిర్మించడంతో ప్రమాదాలకు నెలవు అయ్యాయి. రోడ్లకు ఇరువైపులా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు.

రూ. 23.60 కోట్ల వ్యయంతో నిర్మాణం

శాలిగౌరారం మండలం గురుజాల, మోత్కూరు మండలం (నేటి అడ్డగూడూరు మండలం) మానాయికుంట గ్రామాల మధ్య మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణానికి 2017లో గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆర్‌అండ్‌బీ నిధులు రూ. 23.60 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లను నిర్మించారు. అందులో రూ.18 కోట్లతో 500 మీటర్ల పొడవు హైలెవల్ బ్రిడ్జితో పాటూ రూ.5.60 కోట్ల వ్యయంతో బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 1.50 కిలోమీటర్ల పొడవు అప్రోచ్ డబుల్ లైన్ రోడ్లు నిర్మించారు. 25 సెప్టెంబర్ 2023న అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లను ప్రారంభించారు.

కనిపించని ప్రమాద నివారణ చర్యలు

మూసీనదిపై నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రోడ్ల వెంట ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా 2.5 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో రోడ్లు నిర్మిస్తే రోడ్డు సేఫ్టీ చర్యలు తీసుకుంటారు. కానీ మూసీనది బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్ల ఎత్తు 6 మీటర్లు. ఒకవేళ ఏదైనా వాహనం అదుపుతప్పి రోడ్డు కిందకు పడిపోతే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోవడమే తప్ప బతికి బయటపడడం అసాధ్యం. అప్రోచ్ రోడ్లకు ఇరువైపులా ×డబ్ల్యూ బీమ్ మెటల్ క్రాష్ బ్యారియర్స్‌ ను నిర్మించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తగ్గిన దూరం.. పెరిగిన రాకపోకలు

మూసీనదిపై గురుజాల-మానాయికుంట గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మించడంతో నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట, జనగామ, ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజలకు ప్రయాణ వ్యయ భారం తగ్గింది. శాలిగౌరారం మండల ప్రజలతో పాటూ నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి అడ్డగూడూరు మండల కేంద్రానికి, తిరుమలగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు వెళ్లాలంటే అటు సూర్యాపేట, ఇటు భువనగిరి మీదుగా సుమారు 60 నుంచి 80 కిలోమీటర్లు అదనపు ప్రయాణంతో వెళ్లాల్సి వచ్చేది. గురుజాల-మానాయికుంట బ్రిడ్జి వినియోగంలోకి రావడంతో దూరం తగ్గింది.

రెయిలింగ్ ఏర్పాటు చేయాలి



మూసీ నదిపై గురుజాల, మానాయికుంట గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జికి ఇరువైపులా 6 మీటర్ల ఎత్తులో అప్రోచ్ రోడ్లు నిర్మించారు. కానీ నేటికీ ఆయా రోడ్లకు ఇరువైపులా ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. అప్రోచ్ రోడ్లకకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి. స్థానికులే స్వయంగా కర్రలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకున్నారు.

–నక్క మల్లేష్, గురుజాల

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మూసీనది హైలెవెల్ బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్లు సుమారు 20 అడుగుల ఎత్తులో నిర్మించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్రోచ్‌రోడ్లకు ఇరువైపులా రెయిలింగ్ నిర్మించి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి. అదేవిధంగా అప్రోచ్‌రోడ్డు క్రాస్ అయ్యే ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

–గుండా శ్రీనివాసులు, మాజీ సర్పంచ్, గురుజాల

పారిశ్రామిక వర్గాలకు కొమ్ముకాస్తున్న బీజేపీ

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మర్రిగూడ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలకు కొమ్ముకాస్తూ శ్రామికవర్గాలను అణగదొక్కే కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను తుదముట్టిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ 15వ మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజాధనం దోచుకుతిన్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ దోషిగా నిలబడడం సిగ్గుచేటన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికే మాజీ సీఎం కేసీఆర్, ఆయన కూతులు డ్రామాలు ఆడతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రాజీవ్ యువ వికాస్ పథకాల అమలులో నిస్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పేద ప్రజల పక్షాన సీపీఐ ఎల్లప్పుడు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, బుర్ర శేఖర్, ఎరుకలి నిరంజన్, కొండేటి గిరి, ఇస్కిళ్ల మహేందర్, ఐతగోని వెంకటయ్య, ఎరుకలి యాదయ్య, జక్కలి అంజయ్య, కల్లెట్ల లింగయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

చండూరు: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు. శుక్రవారం చండూరు పట్టణంలోని మాదగోని నర్సింహ భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి కూలీలకు పనిముట్లు, పని ప్రదేశాల్లో టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులను ఎన్‌కౌంటర్ చేస్తున్నారని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దోటి భిక్షం, ప్రధాన కార్యదర్శిగా ఇరిగి సంజీవ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నర్సింహ, మండల కార్యదర్శి నలపరాజు సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు జానిమియా, ఊశయ్య, నాయకులు తిప్పర్తి రాములు, కట్ట వెంకన్న, యాదయ్య, రమేష్, శ్రీను, భిక్షం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



శాలిగౌరారం : వంగమర్తిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసులు



నార్కట్‌పల్లి : ఔరవాణిలో మాట్లాడుతున్న ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి

శాలిగౌరారం: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శాలిగౌరారం మండలంలోని వంగమర్తి, ఎన్‌జి కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. వంగమర్తి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో 184 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ యాదగిరి తెలిపారు. వంగమర్తిలో 68 దరఖాస్తులు, ఎన్‌జి కొత్తపల్లిలో 116 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ అజారుద్దీన్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్‌ఉన్నారు.

దరఖాస్తుదారులు రశీదులు తీసుకోవాలి

నార్కట్‌పల్లి : భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుదారులు తప్పకుండా రశీదు తీసుకోవాలని నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండలం ఔరవాణి, నెమ్మాని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఔరవాణిలో జరిగిన రెవెన్యూ సదస్సులో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా సదస్సులో తహసీల్దారు వెంకటేశ్వర్‌రావు, నయాబ్ తహసీల్దారు రామకృష్ణ, ఆర్‌ఐలు తరుణ్, భవాని, సర్వేయర్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జాల వెంకన్న తదితరులున్నారు.



తిప్పర్తి: కంకణాలపల్లిలో ..

కట్టంగూర్ : మండలంలోని కల్మెర, పామనగుండ్ల గ్రామాల్లో అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కల్మెర గ్రామంలో 33 దరఖాస్తులు, పామనగుండ్లలో 26 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ఎస్ కుమార్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

253 దరఖాస్తుల స్వీకరణ

చిట్యాల: మండలంలోని తాళ్ళవెల్లెంల, చిన్నకాపర్తి గ్రామాల్లో శుక్రవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో 253 దరఖాస్తులను రైతుల నుంచి రెవెన్యూ అధికారులు స్వీకరించారు. తాళ్ళవెల్లెంల గ్రామంలో సర్వేనంబర్ 293లో 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 60 మంది పేదలకు ప్రభుత్వం ఈ భూమి కేటాయించి పట్టాలు ఇచ్చిందని.. ఆ భూములకు హద్దులు నిర్ణయించి ఇవ్వాలని బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ విజయకు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ జి.కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఇందుర్తి, శివన్నగూడ, రాంరెడ్డిపల్లి, తిరగండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు స్వీకరించారు.

తిప్పర్తి: రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి అన్నారు. కంకణాలపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదుస్సులో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ పరుశురాం మాట్లాడుతూ కంకణాలపల్లిలో 66 దరఖాస్తులు, జంగారెడ్డిగూడంలో 75 దరఖాస్తులు వచ్చాయన్నారు.

స్థానికంగా ఉంటూ.. సమస్యలు తెలుసుకుంటూ



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



చండూరులో బైక్‌పై పర్యటిస్తున్న ఎమ్మెల్యే

మునుగోడు: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు నేరుగా తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గతంలో హైదరాబాద్ నుంచి మునుగోడు నియోజకవర్గానికి వచ్చి వెళ్లే ఆయన.. వారం రోజులుగా స్థానికంగానే ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వారం రోజులుగా నూతనంగా నిర్మించిన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.

ఉదయం, సాయంత్రం గ్రామాల్లో పర్యటన..

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడులోని క్యాంపు కార్యాలయంలోనే ఉంటూ మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లలో భాగంగా ప్రతిరోజూ ఓ గ్రామానికి వెళ్లి ఆ గ్రామంలోని వీధులన్నీ కలియ దిరుగుతున్నాడు. ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే విషయాలు తెలుసుకుంటున్నారు. తన వెంట ఉన్న అధికారులతో చర్చించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు.

మధ్యాహ్నం అధికారులతో సమీక్షలు..

ఉదయం ఏదో ఒక గ్రామంలో పర్యటించి తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటున్న ఎమ్మెల్యే.. రెండు, మూడు గంటల పాటు ప్రజల నుంచి వినతులు తీసుకుంటున్నారు. వాటిని వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తున్నారు. అనంతరం రోజుకు ఒక శాఖకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ సమావేశాల్లో నియోజకవర్గంలో ఆ శాఖకు సంబంధించిన సమస్యలు ఏమి ఉన్నాయి.. వాటి పరిష్కారానికి ఎన్ని నిధులు అవసరం అవుతాయని అడిగి తెలుసుకుంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



చిట్యాల: బడి బాట కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణనాయక్



కట్టంగూర్ హైస్కూల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంఈఓ అంజయ్య



నకిరేకల్ : చందంపల్లిలో బడి బాట గ్రామ సభలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చిట్యాల తహసీల్దార్ జి.కృష్ణనాయక్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు సైదానాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి బయట ఉన్న బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చిట్యాల, వెలిమినేడు గుండ్రాంపల్లి, పెద్దకాపర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు గోగికార్ మాధవి, గీత, లుకేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రఘు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

కనగల్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంపీడీఓ జయరాం అన్నారు. శుక్రవారం కనగల్ మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఏఈ వెంకటేశ్వర్లు హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి నాయకులు నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, పగిడిపాటి సత్తయ్య, కొండ ఏడుకొండలు, మాచర్ల రాములు, మండలి పరమేష్, గోగు రవి, కొండ జీవన్, గోగు రమేష్, గోగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బడి బాట ప్రారంభం

నకిరేకల్ : మన ఊరి బడిలో మన గ్రామ పిల్లలను చేర్పించాలని కోరుతూ నకిరేకల్ మండలంలోని బాబాసాహెబ్ గూడెం, పాలెం, చందంపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎంలు శ్రీవాణి, నవీన్‌రెడ్డి వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పారిజాత, ఆదిత్య, అనిత, నర్సింహమూర్తి, కల్పన, నగేష్, ఆయా పాఠశాలల చైర్మన్లు లాస్య, ఉమా తదితరులు పాల్గొన్నారు.

మన ఊరి పాఠశాలలోనే చేర్పించాలని తీర్మానం

నకిరేకల్ మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బడి బాటలో భాగంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. మన ఊరి పిల్లలను మన ఊరి పాఠశాలలోని చేర్పించాలని గ్రామస్తులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కనుకుంట్ల నవీన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాము, ఉపాధ్యాయులు వి.ఆదిత్య, అనిత, అంగన్‌వాడీ టీచర్ రమణశ్రీ, మహిళా అధ్యక్షురాలు చిట్యాల రేణుక, దోమలపల్లి సావిత్రి, గాదగోని వెంకన్న, చిర్రబోయిన నాగరాజు, ఇప్పపల్లి భిక్షం, యాదగిరి, వెంకన్న, పవన్ పాల్గొన్నారు.

బడిబాటపై అవగాహన సదస్సు

చండూరు : మండలంలోని కొండాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై గ్రామ కూడలిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు భూతం ముత్యాలు, గ్రామ కార్యదర్శి పాండురంగం, ఉపాధ్యాయులు భద్రయ్య, భగవంత్‌రెడ్డి, పావని తదితరులు పాల్గొన్నారు.

దామెరభీమనపల్లిలో..

మర్రిగూడ: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని దామెరభీమనపల్లి ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు మంజులత, శ్రీను, అంగన్‌వాడీ టీచర్లు మరియమ్మ, లక్ష్మీ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండల కేంద్రంలో ..

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫర్హానా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి యూసుఫ్, బీసీ హాస్టల్ వార్డెన్ అక్షిత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టంగూర్ మండల కేంద్రంలో..

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావుతో కలిసి బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ఐక్యంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, సునిత, పద్మజ, మేరి సుజాత, స్వరూపారాణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

తిప్పర్తి మండలంలో..

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తిప్పర్తి ఎంఈఓ నర్సింహనాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిప్పర్తి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, సదానందం, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

నాంపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని నాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివంత, వెంకట్, వెంకటయ్య, ఈద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీ హబ్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు వీ హబ్ ఆధ్వర్యంలో నల్లగొండలో ఎంఎస్‌ఎంఈ ర్యాంప్ ఉమెన్ యాక్సలేరేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్‌హెచ్‌జీ మహిళలు, మహిళా పారిశ్రామికవేత్తలకు రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పర్ఫార్మెన్స్ స్కీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ఎంఎస్‌ఎంఈ ప్రోగ్రాం 2 సంవత్సరాలు కొనసాగుతుందని ఇందులో ఎంపికైన మహిళలకు పారిశ్రామికవేత్తలుగా తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా మహిళలకు టెక్స్‌టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు తదితర రంగాల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జ, మహిళలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రాంబాబు

కనగల్: మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన అప్పల శైలజకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం గ్రామంలో మాజీ సర్పంచ్ బొగరి రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శంకర్, భాస్కర్, వెంకన్న, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే జరిమానా

మునుగోడు: ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓ విజయభాస్కర్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ఇతర వస్తువులు విక్రయించవద్దని దుకాణాల యజమానులకు సూచిస్తున్నారు. ప్లాస్టిక్ విక్రయించినా, వినియోగించినా జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. అధికారుల మాట వినకుండా ప్లాస్టిక్ వినియోగించిన ఓ మద్యం దుకాణం యజమానికి ఇటీవల రూ.3వేల జరిమానా విధించారు. ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు విధిస్తామని ఫంక్షన్ హాల్ యజమానులకు నోటీసులు అందజేశారు.



దుకాణ యజమానులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ విజయభాస్కర్ (ఫైల్)